

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

గురువారం | 13 నవంబర్ 2025




## సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనే
# ప్రభుత్వ లక్ష్యం





-సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం -పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తాం

-పేదరికం,కరువు లేని రాష్ట్రంగా మారుస్తాం -ఆకాశమే హద్దుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం

-దేవగుడి పల్లెలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

-వర్చువల్ విధానంలో మూడు లక్షల గృహప్రవేశాల కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తున్నా మని, రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపి ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం మండలంలో దేవగుడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన మూడు లక్షల పేదల ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,స్పెషల్ సెక్రటరీ హౌసింగ్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,సబ్ కలెక్టర్ భావన, విప్ శ్రీధర్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరువ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గృహప్రవేశం చేస్తున్న ప్రతి కుటుంబానికి ఆయన అభినందనలు మిగతా 2లో




## సంచలనం రేకెత్తించిన
# మదనపల్లె కిడ్నీ రాకెట్ ఉదంతం

- జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు పాత్ర ఉన్నట్లు నిర్ధారణ
- ఏడుమందిపై మానవ అవయవాల అక్రమ రవాణా, పలుసెక్షన్ల కింద కేసు నమోదు
- పిక్నిక్ పేరుతో యమునను మోసగించిన పద్మ,సత్య,సూరిబాబు
- అక్రమంగా కిడ్నీని తొలగించిన గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు
- లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ రాజారెడ్డి వెల్లడి
- విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు దేవశిరోమణి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా మదనపల్లె కిడ్నీరాకెట్ ఉదంతం సంచలనం రేకెత్తించింది. ఇందులో అన్నమయ్య జిల్లా వైద్యశాలల సమన్వయకర్త (డీసిహెచ్ఎస్) డాక్టర్ ఆంజినేయులు పాత్ర ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో నిర్ధారించారు. మత్తుమందు డాక్టరుగా సుధీర్ఘ అనుభవం గడించిన డాక్టర్ ఆంజినేయులుకు మదనపల్లెతోపాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా,అనంతపురం,కడప జిల్లాలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులతో పరిచయాలు ఉన్నాయి.ప్రస్తుతం జిల్లా స్థాయి అధికారిగా ఉండడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మదనపల్లె ఎస్బీఐ కాలనీలో నివాసాల మధ్య అనుమతి లేని ప్రదేశంలో గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని సొంతంగా నిర్మించి ఏడాదిగా నిర్వహిస్తున్నారు.ఇందులో తన కుమారుడు అవినాష్ ఆర్థో సర్జన్,కోడలు శాశ్వతి ఆప్తాలమిక్ సర్జనుగా ఉండగా, డాక్టర్ ఆంజినేయులు థైరాయిడ్,చక్కెర వ్యాధి తదితర వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారు.ఇదిలా ఉండగా మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పిపిపి విధానం ద్వారా అపోలో వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటరులో డాక్టర్ ఆంజినేయులు తన పలుకుబడిని ఉపయోగించి కోడలు డాక్టర్ శాశ్వతికి మెడికల్ ఆఫీసరుగా పోస్టు తెప్పించుకున్నాడు. మిగతా 2లో



# పేదవాడికల నెరవేర్చేది కూటమి ప్రభుత్వమే

-అర్హుడైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నెరవేరుస్తాం

-వీరబల్లి మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 స్కీం ఇళ్లను ప్రారంభించిన చమర్తి

**వీరబల్లి,మేజర్ న్యూస్:** మాటలు కాదు చేతల్లో నిరూపించే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వం అని, ప్రతి ఆంధ్రుడు గర్వించేలా ప్రజా పాలన చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని రాజంపేట టిడిపి ఇన్చార్జి మిగతా 5లో




# సంక్షేమమం, అభివృద్ధి సుపరిపాలనే ప్రభుత్వ లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి) తెలిపారు. 2029 నాటికి ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తామన్నారు.ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్తగా ఎంఎస్ఎం ఈ లను అభివృద్ధిచేసి ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలను అందిస్తామన్నారు. డ్వాక్రా మహిళలను పారి శ్రామికవేత్తలుగా అభివృద్ధి చేస్తామన్నారు. డ్వాక్రా సంఘాలు పొదుపు పథకం ద్వారా వేలకోట్లు పొదుపు చేయడం అభినందనీయ మన్నారు. గతంలో పేదలకు పక్కా ఇల్లు గృహాలు కట్టించే కార్యక్రమాన్ని స్వర్గీయ ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి ఇల్లు అంటే గౌరవం అని ఒక చిరునామా అని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు అందించే ఆశయంతో ముందుకెళ్తున్నామన్నారు. నరేగా పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో డ్రిప్ మైక్రో ఇరిగేషన్లను అందిస్తోందని వాటిని వినియోగించి కొని రైతులు అభివృద్ధి చెందాలన్నారు. వచ్చిన 16 నెలల్లోనే మూడు లక్షల ఇల్లు పూర్తి చేశామంటే ఈ ప్రభుత్వ నిబద్ధత పట్టుదలే కారణమన్నారు. వచ్చే ఉగాది లోపు వివిధ దశల్లో ఉన్న పేదల ఇల్లును పూర్తి చేస్తామన్నారు. గతంలో పట్టణాలలో నిర్మించిన ఇళ్లను పూర్తిగా అస్తవ్యస్తం చేశారని వాటన్నిటిని గాడిన పెడుతున్నామన్నారు. ఇంకా ఇంటి స్థలం లేని పేదలు ఉంటే వారికి ఈ ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు మంజూరు చేస్తుందని తెలిపారు. గుంతల రోడ్లను డ్రైనేజీలను పూర్తిగా బాగు చేస్తున్నామని తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలను ప్రక్షాళన చేస్తున్నామన్నారు. ఇల్లు మంజూరుకు ఎస్సీ బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు ప్రిమిటివ్ గిరిజనులకు ఒక లక్ష అదనంగా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ముస్లింలకు కూడా అదనంగా ఇల్లు నిర్మించుకోవడానికి రూ.50 వేలు అందిస్తామని తెలిపారు. రాబోవు ఉగాదికి మరో ఐదు లక్షల ఇల్లును పూర్తి చేస్తామన్నారు. కుటుంబాలు కలిసి ఉండేలా తల్లిదండ్రులకు పిల్లలకు ఉమ్మడిగా ఇల్లును కేటాయిస్తామన్నారు. అలాగే పేదలకు ఉచిత కరెంటు, బీసీలకు సబ్సిడీ ద్వారా అందజేస్తామ న్నారు. గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చి సోలార్ పవర్ లో సంస్కరణ తీసుకొచ్చామన్నారు. రైతులు నేడు పంటలతో పాటు తమ పొలాల్లో కరెంటును కూడా ఉత్పత్తి చేస్తున్నారన్నారు. వినియోగదారులను ఇప్పుడు సోలార్ పవర్ ఉత్పత్తిదారులుగా మార్చామ న్నారు. తెలుగింటి బిడ్డ కష్టాలు చూసి ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. త్వరలో రాయచోటి నియోజకవర్గం లోనీ 68 గ్రామ పంచాయతీలకు ఆరు మండలాలతో తో పాటు పీలేరు తంబళ్లపల్లెలో ఇంటింటికి కులాయినీరు అందిస్తామన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గార్బేజి నుంచి కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచడంతో భారంగా చూసుకునే వృద్ధులను నేడు ప్రేమతో చూసుకుంటున్నారు అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేస్తున్నామ న్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చామని. త్వరలో జరగనున్న విశాఖ ఇన్వెస్ట్మెంట్ మీట్ లో మరో 10 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తెచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. ఆటో డ్రైవర్లు, ఇమాములు, మౌజాములు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఇక్కడ చదువుకున్న పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు రావాలన్న ఉద్దేశంతో పారిశ్రామిక వాడలుగా గ్రామాలను మండలాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాడైన రోడ్లను రూ. 500 కోట్లతో మళ్ళీరోడ్లు పూడుస్తున్నామన్నారు. వెలుగల్లు ప్రాజెక్టు ద్వారా చెరువులకు నీరు అందిస్తామని తెలిపారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తిచేసి రాయిచోటి నియోజకవర్గంలో భూగర్భ జలాలను పెంచుతామన్నారు నదుల అను సంధానం నా జీవిత ఆశయమని శాశ్వత ప్రాతిపదికన త్రాగునీటి సమస్యకు పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఇప్పటికే గోదావరి కృష్ణ నదులను అనుసంధానం చేశానని పెన్నా వంశధారాలను అనుసంధానం చేయాల్సి ఉందని తెలిపారు. రాయలసీమలో భూగర్భ జలాలను మూడు మీటర్లకు పెంచాలన్నారు. టెక్నాలజీని వినియోగించి సుపరిపాలన అందించడంలో భాగంగా 730 సేవలు వాట్సప్ ద్వారా అందిస్తున్నామన్నారు. ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాస్పందనను సేకరించి ప్రభుత్వ అధికారులు జవాబు దారితనంతో పనిచేసే విధంగా చూస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన తుఫాను నేపథ్యంలో ఫ్లడ్ మేనేజ్మెంట్ చేసి తుఫాన్ ను ఎదుర్కొన్నామన్నారు.త్వరలో రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం సంజీవిని పథకాన్ని తీసుకొస్తామని అన్నారు. టెక్నాలజీని వినియోగించుకుని ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజల ఆరోగ్యాన్ని టెస్ట్ లు చేసి వారి ఆరోగ్య పరిస్థితులు కనుగుణంగా మందులను అందజేస్తామన్నారు. రాయలసీమలను హార్టికల్చర్ హబ్బుగా మార్చి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్ సాకారం చేసే దిశగా కృషి చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ప్రదాతని రాత్రింబగళ్ళు కష్టపడి మన రాష్ట్రాన్ని పట్టలెక్కిస్తున్నార న్నారు.ఇది మాటల ప్రభుత్వం కాదనీ చేతల ప్రభుత్వం అని నిరూపించారన్నారు. కేవలం16 నెలల్లో 3లక్షల పేదల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి వారికి అందించడం జరిగిందన్నారు. త్వరలో మరో 6 లక్షల ఇళ్లు పూర్తి చేయబోతున్నామన్నారు. పేదల ఇల్లు నిర్మించుకోవడానికి ఎస్ సి, బీసీలకు 50 వేలు ఎస్టీ లకు 75 వేలు, గిరిజనులకు లక్ష అదనంగా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ అమల్లో భాగంగా చెప్పిన విధంగా పెన్షన్ 4 వేలకు పెంచామన్నారు తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి పథకాన్ని అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి కే చెల్లిందన్నారు.రాష్ట్ర పరిస్థితి బాగోలేకున్నా అన్ని రకాల పథకాలు ఇస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేలు ఇస్తున్నామన్నారు. సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాబోవు 5 సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నామని అన్నారు.స్టీల్ ప్లాంట్,గండి కోట లలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాబోవు తరాల భవిష్యత్ ను దృష్టిలో మన ముఖ్యమంత్రి పనిచేస్తున్నారనీ తెలిపారు. అనంతరం రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా రాష్ట్రంలో 16 నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జల్ జీవన్ పథకంలో భాగంగా రాయచోటి నియోజకవర్గంలో రూ. 300 కోట్లతో ఆరు మండలాలకు త్వరలో త్రాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మన ముఖ్యమంత్రి శ్రీనివాసపురం రిజర్వాయర్ వెలిగల్లు ప్రాజెక్టుల అభివృద్ధి పనులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. గతంలో వంద పడకలుగా ఉన్న ఆసుపత్రిని 50 పెంచి 150 పడకలుగా చేశామన్నారు. ఈ నియోజక వర్గంలో 29 రోడ్లకు పాట్ హోల్ పనులు పూర్తి చేశామన్నారు.ప్రతి ఇంటిలో ప్రతి కుటుంబానికి పథకాలు అందుతున్నాయని మహిళలు ఆనందంగా చెబుతున్నారని అన్నారు. అలాగే పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఎం ఎస్ ఎం ఈ లను ప్రారంభించడం జరుగుతుంద న్నారు. రాయచోటి నియోజకవర్గం లో ప్రధానంగా ఉన్న త్రాగునీటి సమస్యను త్వరలో పూర్తిగా పరిష్కరించనున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మార్గదర్శులకు, బంగారు కుటుంబాలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సంచలనం రేకెత్తించిన మదనపల్లె కిడ్నీ రాకెట్ ఉదంతం

(మొదటి పేజీ తరువాయి)

**దయాలసిస్ సెంటర్ నుంచే కిడ్నీల వ్యాపారం**

దయాలసిస్ సెంటర్ నుంచే కిడ్నీల వ్యాపారానికి బీజం పడింది.మదనపల్లె దయాలసిస్ సెంటరులో టెక్నీషియనుగా ఉన్న బాలరంగడు,కదిరి దయాలసిస్ టెక్నీషియనుగా ఉన్న మెహరాజ్ లను డాక్టర్ ఆంజినేయులు ప్రభావితం చేశారు.అక్కడికి వచ్చే దయాలసిస్ పేషంట్లలో ఆర్థికంగా బలంగా ఉన్న వారిని ఎంపిక చేసి,వారికి కిడ్నీలను ఏర్పాటు చేసే బాధ్యత బాలరంగడు,మెహరాజ్ లు తీసుకున్నారు.అక్కడి నుంచి వైజాగ్ జిల్లా గాజువాకకు చెందిన బ్రోకర్లు పద్మ,సత్య,సూరిబాబుతో సంప్రదింపులు జరిపి వీరికి సన్నిహితురాలు,ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఒంటరి మహిళ అయిన యమునను ఎంపిక చేసుకున్నారు.

**పిక్నిక్ వెళుతున్నానని ఇంట్లో చెప్పిన యమున**

తన స్నేహితులతో కలిసి పిక్నిక్ కు వెళుతున్నానంటూ తల్లి సూరమ్మ,తమ్ముడు నాగేంద్రకు చెప్పిన యమున ఇంట్లోనుంచి ఈనెల 6న గురువారం వెళ్లింది. సోమవారం యమున సెల్ నుంచే తల్లి సూరమ్మకు పద్మ ఫోన్చేసి యమున చనిపోయినట్లు చెప్పడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.ఈ విషయమై రెండో పట్టణ సిఐ రాజారెడ్డి బుధవారం స్థానిక పోలీస్ స్టేషనులో విలేకరులతో మాట్లాడుతూ వైజాగ్ జిల్లా,ఆనందపురం మండలం బొడ్డపాలెం గ్రామానికి చెందిన యమున (29)కు భర్త కృష్ణ ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందాడన్నారు.గాజువాక మండలానికి చెందిన పద్మ,సత్య, సూరిబాబులకు మదనపల్లె దయాలసిస్ కేంద్రంలొ పనిచేసే బాలరంగడు,కదిరి దయాలసిస్ కేంద్రంలో పనిచేసే మెహరాజ్ లతో పరిచయం ఉంది.వీరు యమునను నమ్మించి మదనపల్లి తీసుకువచ్చి గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ ఆపరేషన్ చేయించారన్నారు.ఆపరేషన్ సమయంలో యమున చనిపోవడంతో మృతదేహాన్ని తిరుపతికి తరలించి,మృతురాలి తల్లికి సమాచారం ఇచ్చారన్నారు.ఈ వ్యవహారం చేయిదాటి మెడకు చుట్టుకునే పరిస్థితి ఏర్పడడంతో సూరిబాబు 112 ఫోన్ చేయగా తిరుపతి ఈస్ట్ పోలీసులు దర్యాప్తు చేపట్టి,తిరుపతిలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మదనపల్లి టూటౌన్ కు సమాచారం అందించారు.తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అనంతరం చిత్తూరు జిల్లా డిసిహెచ్ఎస్ ఆంజనేయులు,కిడ్నీ ఆపరేషన్ చేసిన బయటి డాక్టర్ ఒకరు,పద్మ,సత్య,సూరిబాబు,బాలరంగడు,మెహరాజ్ లను అదుపులోకి తీసుకున్నారు.వీరిపై చీటింగ్,మానవ అవయవాల అక్రమ రవాణా,హత్య తదితర సెక్షన్లపై కేసు నమోదు చేసి పైఅధికారుల ఆదేశాలతో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామన్నారు.

**కేసులో లేని డాక్టర్ అవినాష్,డాక్టర్ శాశ్వతి**

కలకలం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసు గ్లోబల్ ఆస్పత్రి చుట్టూనే నడిచింది.ఆస్పత్రి నిర్వహణను డాక్టర్ ఆంజినేయులు కుమారుడు డాక్టర్ అవినాష్,కోడలు శాశ్వతిలు పర్యవేక్షిస్తారు.పైగా డాక్టర్ శాశ్వతి మదనపల్లె దయాలసిస్ సెంటర్ మెడికల్ ఆఫీసరుగా కొనసాగుతున్నారు.కిడ్నీ రాకెట్ వ్యవహారంలో వీరు కీలకంగా వ్యవహరించినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి.అయితే పోలీసులు నమోదు చేసిన కేసులో వీరిద్దరూ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.లోతుగా దర్యాప్తు చేస్తున్నామని,ఎంతమంది ప్రమేయం ఉన్నా అందరిపైనా కేసులు నమోదు చేస్తామని టూటౌన్ సీఐ రాజారెడ్డి పోలీసులు చెబుతున్నారు.

**విచారణ చేపట్టిన జిల్లా అధికారిణి దేవశిరోమణి**

మదనపల్లె కిడ్నీ రాకెట్ ఉదంతంతో జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్ (డెమో) దేవశిరోమణి,డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రమేష్ బాబు,104 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్,హెల్త్ ఎడ్యుకేటర్ రాజ్ గోపాల్ బృందం బుధవారం మదనపల్లె దయాలసిస్ సెంటరులో విచారణ చేపట్టారు.అపోలో మేనేజర్ ముఖేష్ విచారించారు.అనంతరం గ్లోబల్ ఆస్పత్రిలో విచారణ చేపట్టారు నివేదికను జిల్లా కలెక్టరుకు అందజేస్తామన్నారు.

**మా బిడ్డను పొట్టున పెట్టుకున్నారు**

నా కుమార్తె యమున భర్త చనిపోయినా షాపులో పనిచేసుకుంటూ తన పదేళ్ల కుమారుడిని పోషించుకుంటోందని తల్లి సూరమ్మ కన్నీటి పర్యంతమైంది.పిక్నిక్ వెళు_న్నానని చెప్పి మాయలోల్ల బారిన పడి ప్రాణాలు కోల్పోయిందన్నారు.యమున కు సన్నిహితంగా ఉన్న సూరిబాబు,అతనికి తెలిసిన పద్మ,సత్యలు మా అక్కను నమ్మించి కిడ్నీ తీసేసి చంపేశారని తమ్ముడు నాగేంద్ర ఆరోపించారు. దెయ్యాలుగా మారి మానవ అవయవాలను దోచుకుంటున్న డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతురాలి బాబాయ్ అప్పారావురెడ్డి,మామయ్య నూకరెడ్డిలు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, DARBAR AMEENABEE (OLD NAME), PASSPORT NO. S0948115, R/O. D.NO. 1/73, MASID STREET, OBILI (V), PENAGALUR (M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS SHAIK AMIRUNNISA(NEW NAME), W/O. LATE MOHAMMED

# రైల్వే కోడూరులో పార్టీలకతీతంగా కథం తొక్కిన యువత: విద్యార్థులు వామపక్షాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐదు మండలాల నుంచి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు, వామపక్షాలతో, మేధావులు విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతో సహా బుధవారం పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ నుండి ర్యాలీగా మొదలై మండల తహసిల్దార్ కార్యాలయం వరుకు ర్యాలీ నిర్వహించిన అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించి అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలే ఉండగా 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ముందు చూపు ఉన్న ముఖ్యమంత్రిగా పేద పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతనంగా ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు తీసుకురాగా వీటిలో 5 మెడికల్ కళాశాలలను 2023-24 లో ప్రారంభించారు తద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన విద్యార్థులకు ఆదనంగా అందించారు. అనంతరం గతేడాది చంద్రబాబు గద్దనెక్కడంతో వాటికి గ్రహణం పట్టుకుందని 90 శాతం పనులు పూర్తయి మరికొన్ని నిర్మాణ దశలో ఉండగా నేడు వాటిని చంద్రబాబు నాయుడు పిపిపి విధానంలో వారి యొక్క ముఖ్య అనుచరులకు ప్రైవేటు పరం చేస్తూ నిర్ణయం తీసుకోవడం చాలా దారుణమని కొత్త వైద్య కళాశాలలను చంద్రబాబు కుట్రపూరితంగా అడ్డుకోవడంతో మన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, మన విద్యార్థుల ఎంబిబిఎస్ కలలను గండి కొట్టిన చంద్రబాబు సర్కారు అని, వెంటనే ప్రైవేటీకరణను వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ సీనియర్ నాయకులు ముద్దా బాబుల్ రెడ్డి, కొండూరు అజయ్ రెడ్డి , వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఓబులవారిపల్లి మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, పుల్లంపేట మండల కన్వినర్ ముస్తాక్,పెనగలూరు మండల కన్వీనర్ చక్రపాణి, కోడూరు మండల కన్వీనర్ , సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు పండుగోలమని, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రాజశేఖర్ జెడ్పిటిసి పాలింకోట రత్నమ్మ, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముందల నాగేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నంద బాల, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ కార్యదర్శి లింగం లక్ష్మీకర్, సర్పంచులు ఎంపీటీసీలు ఐదు మండలాల నుంచి కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొని ర్యాలి జయప్రదం కావించారు.





# నర్సరీలు నిబంధనల మేర వ్యవహరించాలి : నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు



**రైల్వేకోడూరు, మేజర్న్యూస్ :** జిల్లా ఉద్యాన అధికారి సుభాషిని ఆదేశాల మేరకు రైల్వేకోడూరు మండల ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులు సంయుక్తంగా రైల్వే కోడూరు మండలంలోని పలు బొప్పాయి నర్సిలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సరీ వ్యాపారులందరూ కూడా నర్సరీ యాక్ట్ 2010 నిబంధనలు ప్రకారము నర్స రీలను నిర్వహించి రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని కోడూరు ఉద్యాన అధికారి భాస్కర్ తెలియజేశారు. అదేవిధంగా మొక్కల కొనుగోలు మరియు అమ్మకాలకు సంబంధించిన రిజిస్టర్లలో తగు వివరాలుఎప్పటికప్పుడుపొందుపరచాలని, మొక్కలు కోనుగోలుకి సంబంధించి రైతులకు రసీదులు అందించాలని చిట్వేలు ఉద్యాన అధికారి లోకేష్ తెలియజేశారు. బొప్పాయి విత్తనాలకు సంబంధించి ఎలాంటి కల్తీ జరగకుండా నర్సరీ నిర్వాహకులు విత్తనాలకు సంబంధించి రిజిస్టర్ లను నిర్వహించాలని కోడూరు మండల వ్యవసాయ అధికారి, సందీప్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నర్సరీ యజమానులు, రైతులు, రాఘవరాజ పురం అనంతరాజుపేట ఉద్యాన సహాయకులు సుధీర్ కుమార్ వర్మ హరిబాబు పాల్గొన్నారు.



# చిన్న ఓరంపాడు గృహప్రవేశ కార్యక్రమానికి ముక్కా రూపానంద రెడ్డి,అరవ శ్రీధర్

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులువారిపల్లి మండలం చిన్న ఓరుంపాడు గ్రామం నందు బొమ్మీ సుదర్శన్, బొమ్మీ సుస్మాకు కూటమి ప్రభుత్వం శాంక్షన్ చేసిన కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా బుధవారం హాజరైన సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రధాన అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కొత్త గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముక్కా



రూపానంద రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. సాధారణ ప్రజల కలలను సాకారం చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. అదే విధంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఈనాడుఇన్నిలక్షలగృహాలురాష్ట్రమంతటా పేదవారికి అందడం ఎంతో ఆనందంగా ఉందని. భవిష్యత్తులోమరిన్నిపథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోకూటమి నాయకులు, స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని కొత్త గృహ యజమానిని అభినందించారు

# మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పచ్చిపాల రామకృష్ణ ఆచారి

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** రాష్ట్ర ఐటీ రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ ఐటీ,విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ సమర్థవంతంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి మదనపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తున్న తీరును మంత్రికి వివరించగా ఆయన ప్రశంసించారన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుపాలనలో ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో ముందంజ వేస్తోంద న్నారు. వైసీపీ పాలనలో ఏపి అన్నివిధాల నష్టపోయిందని, ప్రస్తుతం సీఎం చంద్రబాబు తన ముందుచూపుతో రాష్ట్రాన్ని చక్కదిద్దుతున్నారన్నారు. సీఎం చంద్ర



బాబు పాలనలో ఏపీ,ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తాయని ఆయన ఆకాంక్షించారు.

# కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ తండ్రిని పరామర్శించిన ఎంపీ మిథున్ రెడ్డి

– మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మదనపల్లి పట్టణం నక్కలదిన్నె తండాకు చెందిన 25వ వార్డు కౌన్సిలర్ పి ఈశ్వర్ నాయక్,వైయస్సార్సీపి డిస్టిక్ ఎస్టీ సేల్ జనరల్ సెక్రెటరీ పి.అమరేంద్ర నాయక్ ల తండ్రి పి.రామునాయక్ అనారోగ్యంతో తిరుపతి నారాయణ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. అలాగే ఈశ్వర్ నాయక్ అయన తండ్రి క్షేమ సమాచారం తెలుసుకోవడం జరిగింది. అదే క్రమంలో సంబంధిత వైద్యులను కలిసి రాము నాయక్ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో విచారించారు. ఆయన ఆరోగ్యం కుదుటపడేవిధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగేధైర్యంగాఉండాలని ఈశ్వర్ నాయక్ కు భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఈశ్వర్ నాయక్ ఎంపీ మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అథ్లె టెక్స్‌లో జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన హాసిని



**కలికిరి మేజర్న్యూస్:** అథ్లెటిక్స్ లో 100 మీటర్ల పరుగు పందెంలో కలికిరి జడ్పీహెచ్ఎస్ ఇందిరమ్మ కాలనీ విద్యార్థిని జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లుపిడిమోహన్‌రెడ్డితెలిపారు. శ్రీకాకుళం జిల్లా పలాస మండలంలో అథ్లె టిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఎస్‌జిఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో జడ్పీ హెచ్ ఎస్ చదివే వాండ్లపల్లి విద్యార్థిని హాసిని (14 సంవత్సరాలు )100 మీటర్ల పరుగుపందెంలో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. హాసిని వంద మీటర్ల పరుగు పందెంలో జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల ప్రధాన ఉపాధ్యాయులు సి రమేష్ కుమార్ రెడ్డి, పిడి రెడ్డి మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుజిత్,హసీనా,కుమారి,అశోక్,సురేఖ ఈ విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ మరిన్ని విజయాలు పొందాలని ఆశీర్వదించారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి భారీ ర్యాలీ



**పీలేరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరే కిస్తూ పీలేరు పట్టణంలో వైయస్సార్సీపి పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా పీలేరు పట్టణంలోని తాసిల్దార్ ఆఫీస్ దగ్గర భారీ జన సమూహంతో డిటి ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చారు. తర్వాత మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నత కోసం నిరంతరం కృషి చేశారని అందులో భాగంగానే అన్ని కులాలలో ఉన్న అన్ని మతాలలో ఉన్న పేద విద్యార్థులు పేద ప్రజలు లకు విద్య వైద్యం అందించాలనే ఉద్దేశంతో 17 మెడికల్‌కాలేజీలనురాష్ట్రానికి తీసుకువస్తే ఇప్పుడు కూటమిప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రూ. రెండున్నర లక్షల కోట్ల అప్పు చేశారు కానీ ప్రభుత్వ మెడికల్ కాలేజీల కోసం రూ 5 వేల కోట్లు ఇవ్వలేరా అని ప్రశ్నించారు, చంద్రబాబు నాయుడు అసమర్థతను ప్రజల పట్ల ఆయనకున్న చులకన భావాన్ని చూసి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ గ్రామ, మండల స్థాయి నాయకులు, వైయస్ఆర్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన దృశ్యమాలిక






## పేదవాడి కల నెరవేర్చేది కూటమి ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి) చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర రథసారథి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్న సమయంలోనే తాను టిడ్కో ఇళ్లను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం షికారు పాలెం నందు ఆయన టిడ్కో గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సొంతింటి కల ఉంటుందని, నిరుపేదలు ఆర్థిక స్తోమత లేనివారు, పేదలకు సొంతింటి కల తీరని లోటు అని, ఆలోటును పూడ్చేందుకు ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవంగా జీవించేందుకు కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలలు నెరవేర్చే బాధ్యత తీసుకుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, హౌసింగ్ డిఈ మురళీకృష్ణ, ఏఈ, మల్లికార్జున, వీరబల్లి క్లస్టర్ ఇంచార్జ్ పోరుమామిళ్ల చలపతి, తాటికుంటపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రాజు, దుర్గం ఆంజనేయులు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.





# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

**-వచ్చే ఉగాది రోజున 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం -ఇల్లు లేని పేదల గుర్తింపు ప్రక్రియ డిసెంబర్ 1వ తేదీ నాటికి పూర్తి**

**-ఇళ్ల నిర్మాణం నిమిత్తం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు -గత పాలకులు ఇళ్లను రద్దు చేశారు బిల్లులు పెండింగ్ పెట్టారు**

**-కులాన్ని, మతాన్ని, ప్రాంతాన్ని కాదు మంచిని చూడండి -అన్నమయ్య జిల్లా, దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**-రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం**

**-దేవగుడిపల్లిలో లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం జరిగిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్ గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళు నిర్మించు కునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ మంగళవారం కనిగిరిలో ఎంఎస్‌ఎంఈ పార్కు ప్రారంభించామన్నారు. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశామన్నారు. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది

2014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8 లక్షల ఇళ్లు పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారన్నారు. ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోందన్నారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోందన్నారు. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నామన్నారు. ఇకపై ముస్లింలకు కూడా రూ. 50 వేలు అదనంగా అందజేస్తామన్నారు. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు కట్టుకునే స్తోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బీసీలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుందన్నారు. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటా మన్నారు. అని ముఖ్యమంత్రి తెలిపారు.

### అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం

సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలన్నారు. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ. 50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసిందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో



పులివెందులకూ తాగునీరు అందిస్తామన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగం, పెట్టుబడులు అనే మాట వినపడలేదు. నాడు పారిశ్రామిక వేత్తలు పారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సీఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నామన్నారు. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేక పోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదల చేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా మంచి చేసే వారిని ఆశీర్వదించాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### నదుల అనుసంధానంతో కరువుకు చెక్

నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా-కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరువు అనే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తాం అన్నారు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిందన్నారు. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం అన్నారు. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడ నుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్ లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారధి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## 104 సంచార వైద్య చికిత్స కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్** :ఒంటిమిట్ట.మండలంలోని దర్జిపల్లిలో బుధవారం జరుగుతున్న 104 సంచార వై ద్యుయ చికిత్స కేంద్రాన్ని అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 104 సంచార వైద్య చికిత్స కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల వైద్యాధికారి డాక్టర్ భావన, సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రికి వీడ్కోలు



**రాయచోటి ప్రతినిధి,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్క రోజు పర్యటనలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి లో మన ఇల్లు మన గౌరవం, పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమాల ను విజయవంతంగా ముగించుకొని చిన్నమండెం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి కడప విమానాశ్రయానికి సాయంత్రం 5.15 గం.లకు బయలు దేరిన రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డీవో/శ్రీనివాస్, కోడూరుశాసనసభ్యులుఅరవశ్రీధర్,రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు తెలుగుదేశంపార్టీఅభిమానులు,తదితరజిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికారు.

## భారీపరిశ్రమల శాఖసహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మని కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు ముక్క రూపేష్ రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బిజెపి మండల అధ్యక్షుడు ముక్క రూపేష్ రెడ్డి తిరుపతి పర్యటనకు విచ్చేసిన నరసాపురం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖసహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి నాగోత్ రమేష్ నాయుడు తో కలసి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు ఆత్మీయ స్వాగతం పలకడం జరిగింది అని మీడియా వారికి తెలియజేశారు.



## పిపిపి విధానానికి వ్యతిరేకంగా 'ప్రజా ఉద్యమం' కార్యక్రమం

- మదనపల్లి పట్టణంలో కదం తొక్కిన వైఎస్సార్సీపీ శ్రేణులు
- సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం సమర్పణ
- హాజరైన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,పార్టీ ప్రముఖులు




**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాలతో మదనపల్లి నియోజకవర్గ సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ప్రజా ఉద్య మం నిరసన ప్రదర్శన జరిగింది.బుధవారం జరిగిన ఈ నిరసన ప్రదర్శనకు ముఖ్య అతిథి లుగా మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి,రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యనిర్వాక కమిటీ సభ్యులు షమీమ్ అస్లాం,మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,పార్లమెంట్ అబ్జర్వర్ నూతన కాలువ అనిషా రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఇందులో భాగంగా స్థానిక చిత్తూరు బస్టాండ్ వాల్మీకి విగ్రహం నుండి నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు బ్యానర్లు,ప్లే కార్డులు ,నినాదాలతో సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగించారు.అనంతరం కార్యాలయం ఏఓ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సంద ర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. మెడికల్ కళా శాలలను పిపిపి పద్దతిలో ప్రైవేటి కరణ చేయడం వైద్య విద్య వ్యవస్థను ధ్వంసం చేసే చర్య అని విమర్శించారు.వైద్య విద్య అందరికీ అందు బాటులో ఉండేలా చేయడం కోసమే గత ప్రభు త్వంలో మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాల తీసుకు రావడంజరిగిందని గుర్తుచేశారు.ఇందులో భాగం గానే మదనపల్లికి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని 98 ఎకరాల స్థలంలో భవన నిర్మాణం ప్రారంభించడం జరిగిందని గుర్తుచేశారు.పనులు పురోగతిలో ఉంటే కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పనులు నిలిపి వేసి,అసత్య ఆరోపణలు చేయడంపైన మండిపడ్డారు. కృషి చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యనిర్వ కమిటీ సభ్యు లు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు షమీమ్ అస్లాంలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పిపిపి విధానం అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే పేదలకు వైద్యం వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకొని పక్షంలో మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, యువతకు వైద్య విద్యను చేరువ చేయడానికి జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలో తీసుకువచ్చి కరోనా కష్ట సమయంలోనూ నిర్మాణ పనులను చేపట్టి పురోగతి సాధిస్తే,కూటమి ప్రభుత్వం ప్రజాభీష్టానికివ్యతిరేకంగా ప్రైవేట్ కప్పగించడానికి తీవ్రంగా ఖండించారు.ఇప్పటికైనా ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పరిశీలించి వైద్యవిద్యను అందించే విధంగా ప్రభుత్వమే మెడికల్ కళాశాల లను పూర్తిచేసి ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ కౌన్సిలర్లు,వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,లియాఖత్ అలీ,వైయ స్సార్సీపిరాష్ట్రయువజనవిభాగంజాయింట్ సెక్రటరీ ఇర్ఫాన్ షేక్,మయూరి రఘునాథ్ రెడ్డి,నాయకులు రఫీక్ అహ్మద్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్,సుగుణఆంజనేయులు ,మాధవ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి, నాగిరెడ్డి, నరసింహులు నాయుడు, జగదీష్,నిమ్మనపల్లి నుండి రామ్మోహన్ రెడ్డి,చరణ్, దవ్‌నాగరాజు,శారదా రెడ్డి,మేరీ నాగమణి, వినుతా భాయి,లలితా రెడ్డిమంజుల, అమ్మాజాన్, షమా పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెలుగు సంస్థను సందర్శించిన రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కీర్తన

- ఘనంగా సన్మానించిన సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : పట్టణంలోని అమ్మచెరువుమిట్టనందు గల వెలుగు వృద్ధాశ్రమాన్ని మదనపల్లి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కీర్తన సందర్శించారు. బుధవారం వెలుగు సెక్రెటరీ యం.ఉదయ మోహన్ రెడ్డి మరియు వృద్దులు వృద్ధాశ్రమానికి విచ్చేసిన రెండవ అదనపు జూని యర్ సివిల్ జడ్జి కీర్తన,గ్రామజ్యోతి సొసైటీ అధ్యక్షురాలు పారా లీగల్ వాలంటీర్ సుభద్రలకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంలో భాగంగా న్యాయమూర్తి వృద్ధుల ఆరోగ్యం,వసతి,ఆహార సదుపాయాలు,సిబ్బంది సేవలను పరిశీలించారు. అనంతరం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కీర్తన మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు లీగల్ సర్వీసెస్‌లో భాగంగా ఇలాంటి వృద్ధాశ్రమాలలో వున్న వృద్ధులను ఎలా చూసుకుంటు న్నారు. వారికి ఎలాంటి సదుపాయాలను అందిస్తు న్నారనే విషయాలను తెలుసుకోవడానికి వెలుగు వృద్ధాశ్రమానికి రావడం జరిగిందన్నారు.వృద్ధులు ప్రేమ,ఆదరణతో జీవించేందుకు ఇలాంటి సంస్థలు సమాజానికి ఆదర్శమని ప్రశంసిం చారు.వృద్ధుల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న వెలుగు సంస్థ సిబ్బ ందిని అభినందించారు. అనంతరం పారా లీగల్ వాలంటీర్ సుభద్ర మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను భారంగా భావించి వదిలేస్తున్న ఈ రోజుల్లో వెలుగు సంస్థ సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఇంత మంది వృద్దులకు ఆశ్రయం కల్పించి,వారి ఆలనాపాలనా చూసుకుంటున్నారని అభినందించారు.వెలుగుసంస్థ సెక్రటరీ యం. ఉదయ మోహన్ రెడ్డి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కీర్తన,సుభద్రకు జ్ఞాపికలను అందజేసి శాలువతోసత్కరించారు.ఈ కార్య క్రమంలో సోషల్ వర్కర్ గీత,నర్స్ గీతాంజలి,వృద్దులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ న్యాచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ఐదు రోజుల టిఐసిఆర్పి ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా కొనసాగు తోంది.ఈ శిక్షణలో జిల్లా స్థాయి, మండల స్థాయి సిబ్బంది,టిఐసిఆర్ పిలు,ఐసిఆర్పిలు పాల్గొంటు న్నారు.ఈ శిక్షణ కార్యక్రమం మూడవ రోజున రోజున జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ మాట్లాడుతూ ఐసిఆర్పిలు నిర్వహిం చాల్సిన విధులు, బాధ్యతల గురించి సమగ్రంగా వివరిం చారు.గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సూత్రా లను రైతుల వద్దకు చేర్చడంలో ఐసిఆర్ పి లు కీలక పాత్ర పోషించాల న్నారు.అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రయోజనాలు రసాయన రహిత పంటల ద్వారా భూమి సారాన్ని కాపాడడం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం,రైతుల ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలను వివరించారు.అలాగే ఏపీ సీఎన్ ఎఫ్ పథకం గురించి పరిచయం



చేయడంతో పాటు రైతులకు అందుబాటులో ఉన్న వనరులపై అవగాహన కల్పించారు. మూడవ రోజు శిక్షణలో భాగంగా ఏపీల వంకపల్లి మండలంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించారు.ఈ సందర్భంగా గీతాంజలి పొలంలో ఏ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్,పిఎండిఎస్, ఆర్డీఎస్ మోడల్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా టిఐసి ఆర్పిలకు ప్రతి మోడల్ లక్ష్యాలు,అమలు విధానాలు,రైతుల భాగ స్వామ్యంపై వివరించారు.తదుపరి దశలో ఇన్‌పుట్ ప్రిపరేషన్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ద్రవ జీవామృతం,ఘన జీవామృతం,సీడ్ పెల్లెటైజేషన్ తయారీ విధానం,వాటి ప్రయోజనాలు,పంటల పెరుగుదలపై వాటి ప్రభావం గురించి ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఏటీఎం మాడల్ సోయింగ్ చేశారు కార్యక్రమం నిర్వహించారు. ట్రైనింగ్ ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు ప్రాక్టికల్ అవగాహన కల్పించి,ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులు సాధ్యమని పేర్కొన్నారు.ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం గ్రామ స్థాయి వనరుల సిబ్బందికి ఆచరణాత్మక జ్ఞానం, నైపుణ్యాలు,ప్రేరణ అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, టిఐసిఆర్ పి లు,మండల సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా పరిశోధన అవార్డుల ప్రదానోత్సవం

- యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు బుధవారం 2024-2025 విద్యాసంవత్స రానికిగాను పరిశోధన అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు.యూనివర్సిటీ లోని అధ్యాపకులు మరియు విద్యార్థులు పరిశోధనలలో రాణిస్తున్నా రని,ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహు మతులు అందజేసినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి పొందిన వెబ్ ఆఫ్ సైన్స్, స్కోపస్,ఎస్.సి.ఐ,ఐఈఈఈ మొదలైన వాటిలో అధ్యాపకులు విద్యార్థులు పరిశోధన పత్రాలను ప్రచురించడం జరిగిందని,విద్యార్థులను మరియు అధ్యాపకులను మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. 21 లక్షల 31 వేలు రూపాయలను ప్రోత్సా హకాలుగా తమ యూనివర్సిటీలోని 500 మంది అధ్యాపకులు మరియు విద్యార్థులు లబ్ధి పొందారని ఆయన అన్నారు.ఈ ప్రోత్సాహకాలు అందించిన యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల మరియు ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకనాథలకు వైస్ ఛాన్సలర్ డాక్టర్‌సి.యువరాజ్‌కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,అడ్వైసర్ (ఆర్ అండ్ డి) డాక్టర్. తులసీరామ్ నాయుడు,అసోసియేట్ డీన్(ఆర్‌అండ్‌డి) డాక్టర్ శివయ్య,డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శ్రీమంత బసు తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ ఖాదర్ వల్లి 134 ఉరుసుకు ఎంపికి ఆహ్వానం



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల కేంద్రము నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధి లో గల ఆరవ పల్లి రైల్వే కాలనీ లో ఉన్న శ్రీ హజరత్ ఖాదర్ వల్లి 134 ఉరుసు మహోత్సవం నకు దర్గా కమిటీ సభ్యులు వైఎస్ఆర్ సీపీ రాజ్య సభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజరత్ ఖాదర్ వల్లి ఉరుసు మహోత్సవం ప్రతి సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఎం.పి. తెలిపారు. ఈ నెల 28 న గంధం, 29న ఉరుసు కార్యక్రమం ఉంటుందని , మీరు మా ఆహ్వానం కోరిక మేరకు రాగలరని కోరడం జరిగింది అన్నారు. అందుకు అనుకూలంగా అందుబాటు లో ఉంటే తప్పక హాజరౌతా నన్ని కమిటీ సభ్యులకు ఎం పి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కలిం, దర్గా కమిటీ అధ్యక్షుడు కమాల్ భాష, సభ్యులు కలాం, ఇంతియాజ్, శ్రీధర్, మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాలను అధిగమించాలి

- నారాయణ విద్యాసంస్థల డిజిఎం కొండలరావు సూచనలు
- బి.కొత్తకోట నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** విద్యార్థులు పట్టుద లతో చదివి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిం చాలనినారాయణవిద్యాసంస్థల డిజిఎం కొండల రావు సూచించారు.పట్టణంలో నారాయణ పాఠశా లలో ఎస్ఎల్సీ కార్యక్రమాన్ని బుధవారం విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ సృజనాత్మలతో కూడిన వివిధ కృత్యాలను ప్రదర్శిం చడం జరిగింది.ఈ సందర్భంగా డిజిఎం కొండల రావు మాట్లాడుతూ నారాయణవిద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతికకార్యక్రమాలు ఇతర అంశాలపై అవగా హన కల్పిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విశ్రాంత ప్రధానో పాధ్యాయులు రామ చంద్ర రెడ్డి పిల్లల సృజనాత్మను కొనియా డారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల విద్యార్థులకు బహుమతు లను అందజేశారు.ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల ఏజీఎం రవీంద్ర ఫణి కుమార్,ఆర్ఐ ఆంజనేయులు,ఆర్ అండ్ డి హెడ్ అరబి,కో-ఆర్డినేటర్ తహసీన్ వైస్ ప్రిన్సిపాల్ జయచంద్ర, రూభి,రోజ,నాగమణి ఏఓ ఆంజనేయులువిద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పీలేరులో వైసీపీ శ్రేణులు ర్యాలీ

డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి



**పీలేరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకి స్తూ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైసీపీ యువ నాయకుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి అధ్యక్షతన పీలేరులో వైసీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలను ప్రైవే టీకరణకువ్యతిరేకంగా పీలేరు పట్టణంలోని బోదేశావలి దర్గా నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ శివ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పిపిపి విధానంలో మెడికల్ కళాశాల లను ప్రైవేటీకరణ చేయడం దారుణం అన్నారు. ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద విద్యార్థులకు మెడిసిన్ విద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంభం సతీష్ కుమార్ రెడ్డి, జెడ్పీటిసి ఎటి రత్నశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, చింతల రమేష్ రెడ్డి, సాహిత్ రెడ్డి, షాహూర్, ఉదయ్, చక్రి,జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరిన బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** బుధవారం అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం పక్కా గృహాలలో గృహప్రవేశాలు , పక్కా గృహాల లబ్ధిదా రులతో ముఖాముఖి కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు కలిసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని చంద్రబాబు నాయుడుని కోరినట్లుగా తెలిపారు. అలాగే రైల్వేకోడూరు నియోజకవర్గంలో గత ఏడాది ఏప్రిల్ నుండి నేను సుమారు 250 మందికి



అర్హులైన వితంతువులకు 1000 రూపాయలు చొప్పున సొంత నిధులతో బత్యాల భరోసా అనే పేరుతో పెన్షన్ అందజేస్తున్నానని చంద్రబాబు నాయుడుకు తెలియజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్ల పెంపుతో పేదలు ఉప్పు పప్పు తెచ్చుకుని చాలా సంతోషంగా జీవిస్తున్నారు అన్నారు., అలాగే చాలామంది అర్హులైన వారు పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్నారని వారికి వీలైనంత తొందరగా పెన్షన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరి నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బిమినిస్టర్ బి.సి జనార్ధన్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, హౌసింగ్ మినిస్టర్ కొలుసు పార్థసారథి ఎమ్మెల్యేలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, షాజహాన్ భాష, అరవ శ్రీధర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, జనసేన నేత సుంకరశ్రీనివాసులుఇంకానియోజకవర్గ ఇన్చార్జిలు పలు శాఖల చైర్మెన్ లు, అధికారులు ఇంకా పెద్ద ఎత్తున కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్పీ "కోటి సంత కాల సేకరణ"

- ప్రజా ఉద్యమంలో భాగంగా వైసీపీ ఎంపీ రాజ్యసభ సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు
- మేడా రఘు నాథ రెడ్డి, రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలో బుధ వారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకర ణకు వ్యతిరేకంగా వైయస్సార్పీ "కోటి సంత కాల సేకరణ" ప్రజా ఉద్య మంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్య క్రమం లో వైసీపీ ఎంపీ రాజ్యసభ సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీల కులు మేడా రఘునాథ రెడ్డి, రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అకేపాటి అమర్ నాథ్ రెడ్డి పెద్ద సంఖ్యలో రాజంపేట నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాలు మరియు రాజంపేట మున్సిపాలిటీకి చెందిన వైసిపి ప్రజా ప్రతి నిధులు,నాయకులు, కార్యకర్తలు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ ర్యాలీ ఆర్.అండ్.బి. బంగ్లా వద్ద నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. వారు అనంతరం సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసారు.యం.పి మేడా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులను డాక్టర్లు చేయాలనే సంకల్పంతో, పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి17 మెడికల కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. అందులో 7 మెడికల్ కాలేజీలు ప్రారంభించబడగా,మిగతాపది వేగవంతంగా నిర్మాణానికి నోచుకుంటున్న సమయంలో 2024లో అధికారంలోకి వచ్చిన "కూటమి ప్రభుత్వం" కుట్రపూరితంగా వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధపడిందన్నారు. పేదలకోసం జగనన్న నిర్మించిన ఈ మెడికల్ కాలేజీలను సైతం దనదాహంతో ప్రైవేటీకరణ పేరుతో తనవాళ్ళకు కట్టబెట్టాలని చూస్తున్న "కూటమి ప్రభుత్వం"వైఖరీ నీ వైసిపి పూర్తిగా వ్యతిరేకి స్తోందనీ! ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విదానాన్ని పూర్తిగా ఖండిస్తోందన్నారు.రాజంపేట వైసీపీ ఎమ్మెల్యేఅకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకర కు వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాడాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రైవేటీకరణ ఆపేవరకు అవిశ్రాంత పోరాటం చేయడానికి "ప్రజా ఉద్యమాన్ని" చేపట్టామని ప్రజా ఉద్యమంలో భాగంగా గ్రామగ్రామానికి వెళ్ళి "కోటి సంతకాల సేకరణ" చేపట్టి, ప్రజలను చైతన్య పరచడం కోసం నియోజకవర్గ ప్రధాన కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన పలువురు









**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఈ హామీ అమల్లో భాగంగారాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లను వర్చువల్‌గా ప్రారంభించేందుకు రాయ చోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. లబి ్ధదారుల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనేం దుకు చిన్నమండెం హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం చిన్నమండెం హెలీప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపా యాలు, పెట్టుబడుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రవాణా మరియు క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి సుగవాసిప్రసాద్ బాబు, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష,కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశం పార్టీ అభిమానులుముఖ్యమంత్రికిస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు తెలుగుదేశం పార్టీ అభిమానులు హెలీప్యాడ్ వద్ద పేరుపేరునా ఆప్యాయంగా ముఖ్యమంత్రి పలకరించారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పేదల ఆస్థి

- ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేయొద్దు
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించాలి
- ప్రజా నిరసనలును చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి
- వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. అటువంటిది గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే 5 కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభి ంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల లను పూర్తి చేస్తే మాజీ సీఎం జగన కు మంచి పేరు వస్తుందనే దురుద్దేశ్యంతో ప్రైవేటుకు కట్టబెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల్లో సౌకర్యాలు కల్పించలేమని కేంద్రానికి చంద్ర బాబు లేఖ రాయడం దుర్మార్గమని విమ ర్శించారు. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యా ర్థులు, యువతకు తీవ్ర అన్యాయం జరుగుతో ందన్నారు. నిరుద్యోగ భృతి ఎప్పుడి స్తారనే స్పష్టత లేదన్నారు వైద్య విద్య అభ్యసించాలన్న కలపై బాటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంద న్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ద్వారా పేద





విద్యార్థులకు వైద్య విద్య దూరం చేసే కుట్రలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తే వైఎస్సార్ సీపీ తరపున పోరాటాలు చేస్తూనే ఉంటామని హెచ్చ రించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందన్నారు. అమరావతితో పాటు రాయలసీమను అభివృద్ధి చేయాలి : గండికోట–కాలేటి వాగు ప్రాజెక్ట్ పనులను జగన్ హయాంలో యాభై శాతం మేర పూర్తి చేయగలి గామన్నారు. ఈ పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతసేపూ అమరావతి నిర్మాణం అంటారే కానీ, రాయలసీమ అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నమండెం మండలపర్యటన ఉన్న నేపథ్యంలోఈ కార్యక్రమానికి 50 మందికి మించి రాకూడదని పోలీసు అధికారులు తెలిపడంతో తాముసహకరి స్తామనిచెప్పామని, వారి నిబంధనల మేరకు నడుచు కున్నామన్నారు. ఈ కార్యక్రమా నికిప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడంపై ప్రజలలో ఎంత వ్యతిరేకత వుందో అర్థ మవు తోందన్నారు. ఈ ప్రజా నిరసనలును చూసైనా ప్రభుత్వానికి కనువిప్పు కలిగి, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు మంచిగా సేవలు అందిస్తుంటే వాటి పేరును చంద్రబాబు మార్చాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాయచోటిలో శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శ్రీకాంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం
- అంకిశెట్టిపల్లెలో ఘనంగా నూతన గృహప్రవేశాలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మదనపల్లి రూరల్ మండలం అంకిశెట్టిపల్లి నందు బుధవారం సునీతకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి,లబ్ధిదారురాలు సునీతకు గృహప్రవేశం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.ముఖ్యమంత్రి



చంద్రబాబునాయుడురాష్ట్రఅభివృద్ధి,ప్రజల సంక్షేమ మే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియా డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గృహప్రవేశ కార్యక్రమం అట్టహాసంగా జరిగిందని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు రాయచోటి నియో జకవర్గం, చిన్నమండ్యం మండలంలో జరిగిన నూతన గృహప్రవేశకార్యక్రమంలోపాల్గొన్నారు. భవిష్యత్తు లోమదనపల్లినియోజకవర్గంలో ఉన్న పేదలందరికీ స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు చేయి స్తామన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ దీనదయాల్‌రాజు,అంకిశెట్టిపల్లి ఇంచార్జ్ జంగాల వెంకటరమణ(జీవిఆర్),ముసలికుంట నాగయ్య, కొప్పలవెంకటరమణ,చిప్పిలి చెంద్రాయుడు, బీదం గురునాథ్‌యాదవ్,దుబ్బిగాళ్లభాస్కర్,సీతక ప్రతాప్, బాలమాలి శేఖర్,నాయి బ్రాహ్మణ నాయకులు మంజునాథ్ పెద్దఎత్తున మహిళలు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని దేవులచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరఫున జరిగిన అండర్ –14 విభాగంలో హ్యాండ్ బాల్ కి జి.చక్రపాణి 9వ తరగతి విద్యార్థి 28,29,30 తేదీలలో కలికిరిలో జరుగు పోటీలలో,అండర్ 14 ఫుట్ బాల్లో ఏ.గౌతమ్ 8వ తరగతి విద్యార్థి, అమ్మాయిల విభాగంలో పి.ఇంద్రజ 7వ తరగతి విద్యార్థిని వీరిరువురు 19,20,21 గ్రీన్ వ్యాలీ మదనపల్లిలో జరుగు పోటీలలో పాల్గొంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ మేరకు బుధవారం రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు.రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శివశంకర్ లను పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు,పాఠశాల సిబ్బంది,ప్రభాకర్ రెడ్డి,పెన్నయ్య, వెంకటరమణ,రమేష్, రామాంజులు, శారద, నరహరి, పిల్లల తల్లిదండ్రులువారినిఅభినందించారు.అనంతరంపాఠశాల చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడా అవసరాలకు ఎలాంటి సహాయమైనా చేయడానికి పురప్రదలు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాసులు తెలిపారు

# ఇల్లులేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోండి

### డిప్యూటీ ఎంపీడీవో మోహన్ ప్రతాప్





**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండలంలోని చౌడస ముద్రం గ్రామంలో బుధవారం స్వామిత్వ గ్రామసభ డిప్యూటీ ఎంపీడీవో మోహన్ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామమండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో స్వామిత్వ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ గ్రామసభలలో నివాసాలు ఉన్న కుటుంబాలకు ఇళ్ల ఆస్తి పత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 2022 – 23 సంవత్సరంలో ఇప్పటికే ఇళ్ల స్థలాలను సర్వే చేసి కొలతలు తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామపంచా యతీలో 10 నజారా గ్రామాలు ఉండగా 1408 కుటుంబాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎవరికైనా కొలతలలో తేడాలు ఉంటే వారు ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. త్వరలో ఆస్తి కేటాయింపు (పిపిఎం) కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 2.0 ఇండ్ల నిర్మాణాలకు ఈనెల 30వ తేదీ వరకు ఇల్లులేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవచ్చునని సచివాలయం ఇంజనీర్ శివరాణి తెలిపారు. ఈ గ్రామ సభలో గ్రామపంచాయతీ కార్యదర్శి గౌతమి, టీడీపీ నాయకులు చాంద్ బాషా, బుర్ర అరుణ, సచివాలయం సిబ్బంది రెడ్డమ్మ, మహేష్, దినేష్, సంఘమిత్ర శ్యామలమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో వైసీపీ నాయకులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు ధర్మపురంలో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆదేశా నుసారం17 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తునందుకు కుటమిసర్కారుపైనిరసనగాకోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని సంతకా లు చేయిస్తున్న వైఎస్సార్‌సీపీ ఏపీ టూరిజం మాజీ డైరెక్టర్ మండల నాగేంద్ర పట్టణ కన్వీనర్ చెన్నం శెట్టి రమేష్ సర్పంచ్ బుడిగి శివయ్య రమణ బి నాగరాజు సుబ్బారాయుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

ఎంపీడీవో హరినారాయణ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని సోంపల్లిప్రభుత్వఉన్నత పాఠశాలను బుధవారం ఎంపీడీవో హరి నారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పరీక్షలలో మంచి మార్కులు సాధించేలా శ్రమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు శ్రమించాలని అన్ని సబ్జెక్టుల లో మంచి మార్కులు సాధించాలని ఎంపీడీవో హరి నారాయణ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన అందించాల న్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులు ఉత్తీర్ణతసాధించేలాఉపాధ్యాయులచర్యలుతీసుకోవాలన్నారు.గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలను పరిశీలించి తక్కువ శాతం వచ్చిన సబ్జెక్టులలో విద్యార్థులను మెరుగుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 14 నుండి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గఫూర్ రెహమాన్



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట మండలంలో.అంగవైకల్యం నిర్ధారణ సర్టిఫికెట్లు కావలసినవారు దరఖాస్తు చేసుకోవాలి ఆన్లైన్ సర్వీసెస్ అండ్ మీసేవ కోసం సంప్రదించండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వినికిడి లోపం మానసిక వైకల్యందృష్టి లోపాలు మరియు శారీరక వైకల్యం వంటి వైకల్యాలున్న దివ్యంగుల కోసం సదరం స్లాట్ బుకింగ్‌లు నవంబర్ 14, 2025 ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతాయి.రాష్టంలో విభిన్న ప్రతిభా వంతులకు వైకల్య నిర్ధారణకు నవంబర్, డిసెంబర్ 2025 రెండు నెలలకుగాను సదరం స్లాట్ బుకింగ్ నిమిత్తం తమ దగ్గరలోని గ్రామ/వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవలెను. దరఖాస్తుకి కావలిసిన పత్రాలుఆధార్ కార్డుఆధార్ లింక్ ఐన ఫోన్‌తీసుకోని వచ్చి సదరం స్లాట్‌లు బుక్ సర్వీస్ మీసేవ ఒంటిమిట్ట చేసుకోవవచ్చు.దివ్యాంగులు ఈ యొక్క అవకాశం సది్వనియోగం చేసుకోవాలని ఒంటిమిట్ట మండలంలోని నరవక్కటి పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు .గఫూర్ రెహమాన్ అన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

-గ్రంథాలయ శాఖ అధికారి విజయ్ కుమార్

**కలికిరి మేజర్ న్యూస్:** స్థానిక శాఖ గ్రంథాలయం కలికిరి నందు 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని గ్రంథాలయ అధికారి విజయకుమార్ అన్నారు. 14 తేదీన గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, 15వ తేదీన పుస్తక ప్రదర్శన, 16వ తేదీన కవి సమ్మేళనం. 17వ తేదీన గ్రంథాలయ ఉద్యమ కారులను స్మరించడం 18వ తేదీన స్త్రీ సాధికారత మీద చర్చ మరియు మాదకద్రవ్యాల మీద అవగాహన కార్యక్రమం. 19వ తేదీ విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం. 20వ తేదీ న బహుమతి ప్రధానోత్సవం మరియు ముగింపు వేడుకలు నిర్వహిస్తారని చెప్పారు. గ్రంథాలయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సందర్శించాలని ముఖ్యంగా డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని టెట్ 2025 కు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాబోవు డీఎస్సీలో ఉద్యోగం సాధించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రజలు, పాఠకులు, విద్యార్థులు విజ్ఞానవంతులు అందరూ పాల్గొని 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా వీరభద్ర డిగ్రీ కళాశాల వీడ్కోలు వేడుకలు




ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవపట్ల రామ్ సునీల్ రెడ్డి ఇన్చార్జి బాబు రెడ్డి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** 15 సంవత్సరాల క్రితం ఏర్పడిన వీరభద్ర డిగ్రీ కళాశాల మారు మూల ప్రాంతమైన సుండుపల్లి మండలంలో పేద విద్యార్థుల భవిష్యత్తు మార్చడానికి ఏర్పడ్డ కళాశాల వీరభద్ర డిగ్రీ కళాశాల అని ఎంసిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో అధ్యాపకులు తెలిపారు. వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వీరభద్ర డిగ్రీ కళాశాల చైర్మన్ రామ్ సునీల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి సెమిస్టర్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదువుకోవాలని మీరు చదివిన కళా శాలకు మంచి పేరు తెచ్చే విధంగా వ్యవహరిం చాలని అలాగే విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ముఖ్యంగా గంజాయి, మొత్తు పానీయాలకు అలవాటు పడకుండా వ్యవహరించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చదువు చెప్పిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం వీరభద్ర డిగ్రీ కళాశాల ఇంచార్జ్ చేనేపల్లి బాబు రెడ్డి మాట్లాడుతూ ఇదే కళాశాలలో నేను విద్యాభ్యాసం చేసి ఇక్కడే ఉద్యోగం పొంది ఉండడానికి కారుకులైన మా గురువు వీరభద్ర డిగ్రీ చైర్మన్ రామ్ సునీల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని అలాగే నేను ఉన్నత స్థానంలో ఉన్నానంటే మా గురువు సునీల్ రెడ్డి అని తెలిపారు. నాకు తల్లిదండ్రులు లేకపోయినా నాకు తండ్రి దండులాగా వివరించి ఇంతటి వాని చేసిన మా గురువులకు మనసారా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నానని అన్నారు అలాగే 2011వ సంవ త్సరంలో మారుమూల ప్రాంతమైన సుండుపల్లి మండలంలో డిగ్రీ విద్యాను అభ్యసించాలంటే సుదూర ప్రాంతానికి వెళ్లలేక ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థులకు వీరభద్ర డిగ్రీ కళాశాల స్థాపన పేద విద్యార్థులు కు వరం అనే చెప్పుకోవాలి ఎందు కంటే రాయచోటి పట్టణమునందు హరినాథ్ రెడ్డి విద్యాసంస్థలను సపించి ఎన్నోవేల మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా చదువును అందించిన మహానుభావులని అలాంటివారు మన మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి దాదాపు 15 సంవత్సరాలు గడిచిందని 15 సంవత్సరాల కాలంలో ఎంతోమంది పేద విద్యార్థులు డిగ్రీ నందు ఉత్తీర్ణులై ఉన్నత స్థానాలను అవరోధించారని తెలిపారు. అంతేకాకుండా వీరభద్ర డిగ్రీ కళాశాల,హరినాధ రెడ్డి కళాశాలల వ్యవస్థాపకులు మన సొంత మండల వాసులు కావడం మనకు ఎంతో గర్వకారణం అని తెలియ జేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సంస్కృతి నాట్యాలుఅల్లరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ త్రివేణి, అధ్యాపకులు ఓబుల్ రెడ్డి,శివకుమార్, అపర్ణ, భగీ ధర రెడ్డి, జనార్దన్ రెడ్డి, పిరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భవానీ శంకర స్వామి ఆలయంలో కార్తీకమాస శోభ

– స్వామి వారి పల్లకి సేవలో భక్తులు – ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన స్వామి అమ్మవారు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల పరిధి లోని నక్కల పల్లె ,గ్రామంలో వెలసిన శ్రీ భవాని శంకర స్వామి దేవస్థానంలో కార్తీకమాస శోభ కనులు విందుగా జరిగాయి. ఉదయం నుండి కార్తీకదీపం ఆలయంలో వెలిగి ంచి ఉపవాసాలు ఉంటూ స్వామివారి కైకర్యాలలోభక్తులు పాల్గొని ధరించారు. ఆలయ ప్రధాన అర్చకులు అరవింద శర్మ, సాయంత్రం నుండి ప్రదోషకాల పూజలు వైభవంగా జరి గాయి స్వామి వారికి పంచామృతా భిషేకం పుష్పాలతో విశేష అలంకరణ నిర్వహిం చారు. రాత్రి 8 గంటల సమయంలో ఆలయం చుట్టూ స్వామి అమ్మవార్ల పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పల్లకి మోస్తూహర హర మహాదేవ శంభో శంకర అంటూ నినాదాలు చేశారు. శివనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఆల యానికివిచ్చేసే భక్తులకు ప్రజ లకు ఆలయ నిర్వహకులు కమిటీ సభ్యులు భక్తులకు దగ్గరుండి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు



# అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు పర్య టన

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించిన సీఎం చంద్రబాబు లబ్ధిదారులు హేమలత షేక్ ముంతాజ్ బేగం కు ఇంటి తాళాలు అందించిన సీఎం చంద్రబాబు నాయుడు. చిన్నమండెం సీఎం సభలో మొదటిగా మంత్రులు రాష్ట్ర రవాణా శాఖ మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రంపత్సారెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ నీళ్లు లేని పరిస్థితి ఏర్పడిందని శ్రీనివాసపురం రిజర్వాయర్ కు నీరు అందిస్తే 25 వేల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించడం జరిగినట్లు అవుతుందని రాయచోటి నియోజక వర్గం లోని ఆరు మండలాల్లో 37 కోట్లతో బోర్లు వేయించి ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్క పల్లెలో నీటిని అందించడం జరిగిందని రోడ్లు వేయడం జరిగిందని ఆయన అన్నారు మా నియోజక వర్గానికి అన్ని విధాల ఆదుకోవాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు అనంతరం వివిధ శాఖల మంత్రులు వారి వారి చేసిన అభివృద్ధి పనులపై వారు మాట్లాడడం జరిగింది అనంతరం చంద్ర బాబునాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు మూడు లక్షలు గృహ ప్రవేశాలకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టినట్లు ఆయనతో అన్నారు అలాగే ఇండ్ల లబ్ధి దారుల అందరికీ అభినందనలు తెలియజేస్తూ మిగతా ఇండ్లు కూడా పూర్తిచేసి త్వరలో అప్పగిస్తామని ఆయన తెలిపారు ఇవాళ నా జీవితంలో చాలా ఆనందంగా ఉందని నిన్న కనిగిరిలో 97 పరిశ్రమలకు పునాది వేశామని వాటి వల్ల కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ లో ఏర్పాటు చేయడం జరు గుతుందనివాటివల్ల మహిళలను పారిశ్రామి క వేత్తలుగా తయారు చేసే బాధ్యత నాదే అని ఆయన అన్నారు డాక్రా రుణాలు తీసుకున్న మహిళలు సక్రమంగా డబ్బులు చెల్లించడం జరుగుతుందని అలాగే పొదుపు సక్రమంగా చేసుకుంటూ ఇప్పుడు 25 కోట్లు వారి అకౌంట్లో ఉన్నట్లు ఆయన తెలిపారు 2029 నాటికి ప్రతి ఒక్క పేదవాడికి సొంతిల్లు ఉండాలని ప్రభుత్వ లక్ష్యం అని ఇల్లు అంటే నాలుగు గోడలు కాదని భవిష్యత్తుకు భద్రత పేదలకు తొలిసారి పక్కా ఇండ్లు నిర్మించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అప్పట్లో మన వాళ్లు గుడిసెలు వేసుకునే గాలికి అవి ఎగిరిపోయే విధంగా ఉండేవని అలా కాకుండా శాశ్వత గృహాలుగా నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో ఎన్టీఆర్ 1984లో ఇల్లు కట్టించడం జరిగిందని ఆయన అన్నారు రాయచోటి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఇంటికి తాగునీటి కోసం కులాయి ద్వారా నీటిని అందించడం జరుగుతుం దని ఆయన అన్నారు వెలుగులు ద్వారా ఆరు మం డలాలకు తాగునీటి ని ఇస్తూ రాబోయే సంవత్సరం శ్రీనివాసపురం రిజర్వాయర్ కు నీటిని తెప్పించడం జరుగుతుందని ఆయన అన్నారు రైతులు ఎప్పుడు వరి మడి నే నమ్మకుండా ప్రత్యామ్నాయ పంటల్లో పెట్టుకోవాలని గతంలో బిసి కులస్తులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఎస్సీలకు 100% ఇవ్వడం జరిగిందన్నారు ఈ శ్రీనివాసపురం రిజర్వాయర్ ద్వారా రైతులకు నీళ్లు నాలుగు మీటర్లు లోతులో ఉన్నట్టు ప్రతి ఒక్క చెరువుకు నీటిని నింపి వాటి ద్వారా రైతులు పంటలు వేసు కునే విధంగా కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు అలాగే సోలార్ ద్వారా ప్రతి ఒక్క రైతు మోటార్లకు ఇండ్లకు తక్కువ ఖర్చుతో అమర్చు కోవడంమంచిదని కరెంటు వల్ల చార్జీలు ఎక్కువగా చెల్లించడం మంచిది కాదని ఆయన అన్నారు అలాగే సూపర్ సిక్స్ చెప్పిన విధంగా అధికారం లేక వచ్చిన నెలకే ఏప్రిల్ లో 4000 రూపాయలు పింఛను పెంచి ఇవ్వడం జరిగిందన్నారు 4000 మరియు 6000 మరియు 10000 మరియు 15 వేల రూపాయలు పింఛన్లు ఇవ్వడం ఈ ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు సంవత్సరానికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు రాష్ట్రంలో ఎక్కడైనా వెళ్లడానికి మరియు గుడులు గోపురాలు తల్లిదండ్రులను చూడటానికి రాష్ట్రంలో ఫ్రీ బస్ విధానాన్నికల్పించి అన్ని విధాలా సహకరించామని ఆయన అన్నారు తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించడం జరిగిందని ఆయన ప్రజలను ఉద్దేశించి తెలిపారు రాబోయే కాలంలో టెక్నాలజీ అధికంగా ఉంటుందని ఇంటి నుండే తహసిల్దార్ మరియు కలెక్టర్ ఆఫీస్ లలో జరిగే పనులన్నీ ఆన్లైన్ ద్వారా సేకరించవచ్చని ఈ టెక్నాలజీని కనుక్కోవడం జరుగుతుంది అన్నారు గతంలో వచ్చిన తుఫానులు ఎక్కడెక్కడ వర్షాలు పడుతున్నాయి చెరువులు నిండడం వాటిలో గండిపడటం అవన్నీ గమనించడం జరిగిందని ఎప్పటికప్పుడు వరద వచ్చి ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వాళ్లకు కావాల్సిన వసతులు అధికారుల ద్వారా అందించడం జరిగిం దన్నారు ఈ కార్యక్రమంలో నాయుడుతో పాటు మంత్రులు జిల్లా అధికారులు ప్రజలు పాల్గొని సభను జయప్రదం చేసినట్లు అధికారులు తెలిపారు

# ఆదిత్య కళాశాల వారి ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం

– ఆలోచింపజేసిన విద్యార్థుల నాటక ప్రదర్శన



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్ సంస్థ) ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఒంటిమిట్ట గ్రామ హైస్కూల్లో శక్తివంతమైన,ప్రభావవంతమైన నాటక ప్రదర్శనను నిర్వహించింది.మానవ జీవితంలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి,విద్యార్థులను అభ్యసించడానికి ప్రేరేపించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చేసిన ఈ నాటక ప్రదర్శన ఆలోచింపజేసే విధంగా ఉంది.వ్యక్తిగత అభివృద్ధి,వృత్తిపరమైన పురోగతి మరియు సామాజిక సేవకు విద్య ఎంత శక్తివంతమైన సాధనమో ఈ నాటకం స్పష్టంగా చూపించి ంది. ఆకర్షణీయంగా,సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించబడిన ఈ స్కిట్ హైస్కూల్ విద్యార్థులకు బాగా నచ్చింది.విద్య అనేది ఒకరి పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసే తాళం చెవి అనే సందేశాన్ని సమర్థవంతంగా అందించింది.ఈ కార్యక్ర మంలో కళాశాల యాజమాన్యం కళాశాల సెక్రటరీ ఆర్ .రామ మోహన్ రెడ్డి,అధ్యక్షులు ఎం.నాగమల్లారెడ్డి, కళాశాలడైరెక్టర్డాక్టర్ఎస్.రామ లింగారెడ్డి పాల్గొన్నారు.విద్య యొక్క ప్రాముఖ్యతపై తమ అమూల్యమైన ఆలోచనలను పంచుకున్నారు.ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగా రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది కేవలం డిగ్రీలు సంపాదించడం మాత్రమే కాదు,విమర్శనాత్మక ఆలోచన, అను గుణ్యత మరియు నైతిక విలువలను పెంపొందిం చుకోవడమని నొక్కి చెప్పారు.అలాగే ప్రతి ఒక్కరు బాధ్యతాయుతమైన మరియు వినూత్న పౌరులుగా ఎదగడానికి విద్యను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మాట్లాడుతూ సామాజిక అంతరాలను తగ్గించడంలో మరియు సమ్మిళిత వృద్ధిని పెంపొందించడంలో విద్య పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. నేర్చుకోవడానికి మరియు సమాజాలకు సానుకూలంగా సహకరించడానికి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. విభాగ అధిపతి డాక్టర్ ఎం.రోషిణి మాట్లాడుతూ ఇంజనీరింగ్ మరియు సాంకేతికత వంటి ఆధునిక రంగాలలో ఉన్న అద్భుతమైన అవకాశాల గురించి వివరించారు. విద్యార్థులు తమ అభిరుచులకు అను గుణంగా ఉన్న కెరీర్లను ఎంచుకోవడానికి మరియు దేశాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రేరణనిచ్చారు.ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలోని ఇతర అధ్యాపక సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని,విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్స్లో నిమగ్నమయ్యారు.ఈ చర్య కళాశాల యొక్క ఔట్రీచ్ మరియు సామాజిక సేవ పట్ల నిబద్ధతను తెలియజేసింది.ఒంటిమిట్ట హైస్కూల్ హెడ్మాస్టర్ వెంకటరమణ మాట్లాడుతూ నాటకం ప్రదర్శించినందుకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మరియు అధ్యాపకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ రోజు ఇక్కడ అందించిన శక్తి మరియు సందేశం మా విద్యార్థులపై లోతైన ప్రభావాన్ని చూపిందన్నారు.మా గ్రామంలోని తరువాత తరం అభ్యాసకులను ప్రేరేపించడానికి ఆదిత్య కళాశాల చేసిన ప్రయత్నాలను మేము ఎంతోఅభినందిస్తున్నామన్నారు.ఈ చొరవ నిజంగా జాతీయ విద్యా దినోత్సవ స్ఫూర్తిని చాటి చెప్పిందని కొనియాడారు.ఈ విజయవంతమైన కార్యక్రమం ఉన్నత విద్యా సంస్థలకు స్థానిక సమాజాలకు మధ్య ఉన్న కీలక అనుబంధాన్ని,అలాగే ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి విద్య అనేది ఒక ఉమ్మడి బాధ్యత అనే సందేశాన్ని బలపరిచింది.

# ఏపీఐఐసీ రైతులకు మీరే న్యాయం చేయాలి : మంత్రి లోకేష్ కు ఫిర్యాదు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎం ఎస్ ఎం ఈ పార్క్ కోసం కేటాయించిన పేదల భూములకు న్యాయం చేయాలని టిడిపి సీనియర్ నాయకుడు రెడ్డికోట బిఎంఆర్ మంత్రి లోకేష్ కు ఫిర్యాదు చేశాడు. బుధవారం ఆయన అమరావతిలో మంత్రి లోకేష్ తో కలిసి ఏపీఐఐసీకి కేటాయించిన 20 ఎకరాల భూమి గత 50 ఏళ్లుగా పేదలు సాగు చేసుకుంటున్నారని నేడు ఆ భూములకు రికార్డులు లేవని అధికారులు చెప్తున్నారని ఆ భూములనే నమ్ముకున్న అణగారిన వర్గాల రైతులు నష్టపోతున్నారని బిఎంఆర్ వివరించారు. అదేవిధంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో కల్తీ మద్యం కేసుతో నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడ్డారని ఇప్పటికైనా ప్రజాదరణ కలిగి ప్రజల కోసం సేవ చేసే నాయకుడిని ఇన్చార్జిగా నియమించాలని కోరారు. మంత్రి లోకేష్ సమస్యలపై స్పందించి త్వరలో సరైన నిర్ణయం తీసుకుంటామని ఆయనకు హామీ ఇచ్చారు.

# నేడు జరిగే ఏఎంసి ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయండి

– డైరెక్టర్లు చల్లా నరసింహులు,ప్రమీల మునిరాజ,మణిలు పిలుపు – హాజరవుతున్న మంత్రులు,ఎమ్మెల్యేలు,ప్రముఖులు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** నేడు అనగా (గురువారం) జరిగే మదనపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఎంసి డైరెక్టర్లు చల్లా నరసింహులు,ప్రమీల మునిరాజ, బి.మణిలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద టమోటో మార్కెట్ యార్డుగా నీరుగట్టువారిపలిలోని టమోటా మార్కెట్ యార్డ్ అతి పెద్దదిగా ప్రసిద్ధిగాంచిం దన్నారు. తమను డైరెక్టర్లుగా నియమించినందుకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం, టమోటా రైతుల శ్రేయస్సు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని వారు స్పష్టం చేశారు. మార్కెట్ యార్డు ప్రాంగణంలో అట్టహాసంగా జరిగే ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రులు సత్యకుమార్ యాదవ్,నాదెండ్ల మనోహర్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలతోపాటు కూటమి పార్టీలకి చెందిన ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజల రాజధాని అమరావతి,ఏపీ జీవనాడి పోలవరం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా మదనపల్లె జిల్లా ఏర్పాటుకి మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలపడంతో ఇక్కడ ప్రజల ఆకాంక్ష త్వరలో నెరవేరబోతోందని హర్షం వ్యక్తం చేశారు.కావున ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి బిజెపి, జనసేన,టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తునతరలిరావాలని కోరారు.ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.

# నూతన సీతారామ ఆలయంలో విశేష పూజలు విగ్రహ ప్రతిష్ట

– మూడు రోజులపాటు పూజలు – అన్నదాన కార్యక్రమాలు – శనివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**సంబేపల్లి మేజర్న్యూస్ :** మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం ముద్దినేని వాండ్లపల్లెలో నూతనంగా నిర్మించిన సీతారామ ఆలయంలో మూడు రోజులపాటు నవంబర్ 13, 14 ,15 పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు . నేడు గురువారం ఉదయం యాగశాల ప్రవేశం, గణపతి పూజ సాయంత్రం స్వామివారిమెరవణి,అంకురార్పణ, గణపతి హోమం, సాయం దీక్ష హోమం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నవంబర్ 14 ప్రాత కాల పూజ, స్వామివారికి అభిషేకం, ఆదివాస హోమములు, మూల మంత్ర హోమములు,సాయంత్రంసాయం దీక్ష హోమం, పుష్పాదివానము, దాన్యాది వానము ,తదితర పూజా కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. శనివారం నవంబర్ 15 ఉదయం ప్రాతకాల పూజ, దీక్ష హోమము, శాంతి పాష్టిక కహోమము, గర్త పూజ 11 గంటలకు యంత్ర స్థాపన ,ధ్వజ, శిఖర సహిత సీతారాముల విగ్రహ ప్రతిష్ట, స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మదనపల్లిలో జరిగిన ప్రజాఉద్యమానికి విశేష స్పందన

వైకాపా అంగన్వాడి విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అమ్మాజాన్ హర్షం




**మదనపల్లె,మేజర్న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి విధానానికివ్యతిరేకంగావైకాపాఅధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనలతో మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఉద్యమం కార్యక్రమంవిజయవంతమైందనిఆపార్టీఅంగన్వాడీ విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అమ్మజాన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూపిల్లలభవిష్యత్తుకోసంవైఎస్సార్సీపీచేపట్టిన ప్రజా ఉద్యమానికి పెద్దఎత్తున స్పందన లభించడం శుభ పరిణామ మరన్నారు. ముఖ్యంగా అప్పారావు తోట నుండి తన పిలుపు మేరకు అధిక సంఖ్యలో మహిళలు తంలి వచ్చారన్నారు.ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిస్సార్ అహ్మద్ చేస్తున్న పోరాటానికిప్రజలుమద్దతుతెలుపుతున్నారన్నారు.గతవైసిపిపాలనకు, ప్రస్తుతం కూటమిపాలనకుఎంతో తేడా ఉందని ప్రజలకు అర్థమైందన్నారు. ప్రజా ఉద్యమంకార్యక్రమాన్నిజయప్రదంచేసినవైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాలు, నాయకులు,కార్యకర్తలు,మహిళలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామంలోని ప్రతి ఒక్కరు ఇళ్లను, ఇంటి పరిసరాలను, వీధులను పరిశుభ్రంగా ఉంచుకొని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ తెలిపారు. బుధవారం రాజంపేట మండలం ఊటుకూరు పంచాయతీలోని అన్ని గ్రామాలను పరిశీలించి గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, మట్టి కుప్పలను, చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. మన ఇళ్లల్లో ఉన్న చెత్తను కవర్లలో ఉంచి ఇళ్ల వద్దకు వచ్చే చెత్త సేకరణ వారికి ఆ చెత్తను ఇవ్వాలని సూచించారు. గ్రామంలోని మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించారు. స్వచ్ఛ ఊటుకూరు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛభారత్ భాగంగా చేపట్టినటువంటి ఈ పారిశుధ్య కార్యక్రమానికి వెలుగు సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు , సచివాలయ సిబ్బంది, ఉపాధి కూలీలు, సిఆర్పి ద్వారా ఇంటింటికివెళ్లిప్రజలకుపారిశుధ్యనిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు సర్పంచ్ ఈశ్వరయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అచ్యుత్ సాయి, పంచాయతీ సిబ్బంది వెంకటయ్య, హేమంత్ , స్థానిక నాయకులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేక్వాండో పోటీలకు చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక

**చిట్వేలి మేజర్ న్యూస్ :** చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పసుపుల కుసుమిత ,టేక్వాండో పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. చిట్వేలి ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులుగాఎన్.సి.సి.ఆఫీసర్ గా పనిచేస్తున్న రాజశేఖర్ కుమార్తె కుసుమిత.ఈనెల తొమ్మిదవ తేదీన ప్రొద్దుటూరులో నిర్వహించిన టేక్వాండో పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో జిల్లా రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని పసుపుల కుసుమిత సంతోషాన్ని వ్యక్తపరుస్తూ,టేక్వాండో నేర్చుకోవడం వలన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ముందుకంటే పెంపొందిందని తెలిపారు. శిక్షణ ఇచ్చినా ఎస్ వికేస్పోర్ట్స్ అకాడమీశివాజీ మాస్టర్కి కృతజ్ఞతలు తెలి పారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినిఉపాధ్యాయులుతోటి విద్యార్థులు కుసుమితాను కరతా ల ధ్వనులతో అభినందించారు.ఈ కార్యక్రమంలోపసుపుల రాజశేఖర్, సుహాసిని, రమాదేవి మొదలగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాఉద్యమంలో పెద్దఎత్తున పాల్గొన్న 3వ వార్డు వైసిపి నాయకులు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైకాపా రాష్ట్ర అధినాయకత్వం పిలుపు మేరకు మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో చేపట్టిన ప్రజా ఉద్యమం కార్యక్రమానికి పట్టణంలోని మూడవ వార్డు నుండి సీనియర్ నాయకులు నాగిరెడ్డి,వైకాపా యువజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు నరసింహులు నాయుడు,చిన్నికృష్ణ మరియు జగదీష్ ఆధ్వర్యంలోపెద్దఎత్తుననాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిపిపి విధానాన్ని తీసుకొచ్చి కూటమి ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడంతోపాటు, సామాన్యులకు ఉచిత వైద్యాన్ని అందకుండా చేసేందుకు కుట్రలు పన్నుతోందన్నారు.దీనికి వ్యతిరేకంగా వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారన్నారు.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సూచనలు మేరకు నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి విశేష స్పందన లభించడం హర్షణీమన్నారు.కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.దీంతో ప్రజలు ప్రజా ఉద్యమానికి మద్దతు తెలిపారన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి స్వస్తి పలకాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, నియోజకవర్గం పరిశీలకులు నూతన కాలువ అనూష రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షమీం అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,ఇతర వైసిపి ప్రముఖులు హాజరు కావడంతో పార్టీ శ్రేణులు కదం తొక్కయన్నారు.ఈ కార్యక్రమంలో మూడవ వార్డు నాయకులు కళ్యాణ్,రూపేష్, మణి,రాజు నాగార్జున,ధన,పవన్ కుమార్,నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ రాకెట్ దొంగలను కఠినంగా శిక్షించాలి

– డిసిహెచ్ఎస్ ఆంజనేయులను అరెస్టు చేయాలి – గ్లోబల్ ఆసుపత్రిని అనుమతులు రద్దుచేయాలి – కిడ్నీ రాకెట్ పై సమగ్ర విచారణ జరిపించాలి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కిడ్నీ దొంగలను కఠినంగా శిక్షించాలని, డిసిహెచ్ఎస్ ఆంజనేయులను అరెస్టు చేసి డాక్టర్ పట్టా వెనక్కి తీసుకోవాలని,గ్లోబల్ ఆసుపత్రిని మూసివేసినని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లిలో బట్టబయలైన కిడ్నీ రాకెట్ ముఠా గుట్టును విప్పాల్సిన అవసరం ఉందని,అందుకోసం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.కిడ్నీ రాకెట్ ముఠా సభ్యుల మధ్య ఒప్పందాలు కుదరకపోవడం వలన మాత్రమే ఈ దందా బయటపడిందని లేని పక్షంలో తెలిసే ప్రశ్నే లేదన్నారు.ఎన్నిరోజులుగా కిడ్నీల దొంగతనం జరుగుతోందో,ఎంతమంది చనిపోయారో,సమాచారం సమగ్రంగా రాబట్టాలని చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదన్నారు.కిడ్నీ రాకెట్ వ్యవహారంలో అధికారుల పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయని అందుకోసం రాకెట్ దందా పట్ల సిట్టింగ్ జడ్జి లేదా ఐఏఎస్ అధికారి ద్వారా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో పిపిపి పద్ధతుల్లో నడుస్తున్న డయాలసిస్ సెంటర్లో మెడికల్ ఆఫీసరుగా ఉన్న డాక్టర్ శాశ్వతికి అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ ఆంజనేయులు సహకారం కారణంగా ఈ కిడ్నీ దందా జాతీయంగా విస్తరించిందని,అంతర్జాతీయ సంబంధాలు కూడా ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పిపిపి మోడల్ లో మెడికల్ కాలేజీ నిర్వహిస్తే ప్రజల ఆరోగ్యాల పరిస్థితి ఎట్లున్నా అవయవాలు కూడా దొరక్కుండా పోయే ప్రమాదం ఉందనేందుకు సజీవ సాక్ష్యం తాజా సంఘటన అన్నారు. అందుకోసమే మెడికల్ కాలేజీ పిపిపి మోడల్ లో అభివృద్ధి చేయడాన్ని వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.డిసీహెచ్ఎస్‌గా ఉన్న ఆంజనేయులు తమ కోడలు శాశ్వతను డయాలసిస్ సెంటరులో అర్హత లేకపోయినా మెడికల్ ఆఫీసర్ నియమించుకున్నారంటే ఆయనకు ఉన్న పలుకుబడి ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుందని,ఈ దందా వెనుక రాజకీయ శక్తుల ప్రమేయంపైనా అనుమానం వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలు కాపాడే ప్రత్యక్ష దేవుడిగా ఉన్న డాక్టర్ల వృత్తిలో ఉంటూ కిడ్నీ దొంగతనాలకు పాల్పడి,వ్యాపారాన్ని కొనసాగించడం అత్యంత హేయమైన చర్య అని,డాక్టర్ వృత్తికేకళంకం అన్నారు.ఆంజనేయులు డిసిహెచ్ఎస్ పదవి నుంచి తొలగించడమే,కాకుండా డాక్టర్ పట్టావెనక్కి తీసుకోవాలని,గ్లోబల్ ఆసుపత్రిని సీజ్ చేసి అందులో పనిచేస్తున్న డాక్టర్లను,సిబ్బందిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ ,ప్రభాకర్ రెడ్డి,కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

# మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు

– నిమ్మనపల్లె మండల విద్యాశాఖ అధికారి నారాయణ వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** త్వరలో మండల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు నిమ్మనపల్లి మండల విద్యాశాఖ అధికారి నారాయణ పేర్కొన్నారు.బుధవారం రెడ్డివారిపల్లి ఏపీ ఆదర్శ పాఠ శాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావే శానికి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .(పురుషుల కోసం క్రికెట్,మహిళలకు త్రోబాల్) పోటీలు ఉంటాయన్నారు. కావున ఈ క్రీడల్లో ఉపాధ్యాయులంతా పాల్గొని మానసిక,శారీరక ఉల్లాసాన్ని పొందాలని సూచించారు.ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు క్రీడల యొక్క ఆవశ్యకతను తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నిమ్మనపల్లె నాదిర్షా వలి,మండల యుటిఎఫ్ నాయకులు,మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, పీడీలు,పీఈటీలు అన్ని యూనియన్ నాయకులు పాల్గొన్నారు.